RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 190 పేజీలు: 04 శనివారం27డిసెంబర్2025

# పిల్లలంతా న్యూస్ పేపర్ చదవాలి



**మన సాక్షి గొంతుక డెస్క్** విద్య వ్యవస్థలో ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. తాజాగా పాఠశాలల్లో వార్తా పత్రికల పఠనం తప్పనిసరి చేస్తూ మార్గదర్శకాలను విడుదల చేసింది.విద్యార్థి దశ నుంచే పిల్లల్లో జ్ఞానం పెంపొందించాలంటే కనీసం 10 నిమిషాలు పత్రికా పఠనం చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను కూడా కూడా ప్రభుత్వం వెల్లడించింది. భవిష్యత్తులో వారు రాసే పోటీ పరీక్షలకు ఎంతో దోహదపడుతుందని పేర్కొంది. అలాగే సంపాదకీయాలు చదవడం ద్వారా పదజాలం మెరుగుపడటమే కాకుండా.. సొంతంగా రాసే నైపుణ్యం పెరుగుతుందని వెల్లడించింది

# రప్పా రప్పా అంటే వదలి పెట్టం

**మన సాక్షి గొంతుక డెస్క్** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.వైసీపీ హయాంలో మళ్లీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారని ఫైర్ అయ్యారు. రప్పా రప్పా అని పోస్టర్లు వేసి బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని మండిపడ్డారు. జగన్ అండ్ కో ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదలిపెట్టనని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.





# 10 ఏళ్ల బాలుడికి రాష్ట్రపతి నుంచి బాల పురస్కారం

**మన సాక్షి గొంతుక డెస్క్** 10 ఏళ్ల బాలుడు శ్రవణ్ సింగ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా "ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం" దక్కింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో యుద్ధభూమిలో ఉన్న మన జవాన్లకు నీరు, పాలు, లస్సీ అందిస్తూ తన దేశభక్తిని చాటుకున్నాడు.

# మా అయ్య తెలంగాణ తెచ్చిన మొనగాడు

**మన సాక్షి గొంతుక డెస్క్** మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. పాలమూరు %-% రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు.







# తెలంగాణకు కావాల్సింది ఉద్యోగాలు

**మన సాక్షి గొంతుక డెస్క్** సిఎం రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ ప్రజా సమస్యలు వదిలేసి బూతు పురాణం అందుకున్నారని, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉండి అసభ్యకరంగా దూషించుకున్నారని విమర్శించారు. తెలంగాణకు కావాల్సింది ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతులకు మద్దతు అని.. తెలియజేశారు. పాలన కోసం ప్రజలు ఓటేస్తే 2014 నుంచి మురికి రాజకీయాలే నడుస్తున్నాయని, అభివృద్ధిపై చర్చను పక్కన పెట్టి గొడవలతో కాలక్షేపం చేయడం దురదృష్టకరమని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.



# అన్ ఫిట్ ఉద్యోగులకు ఆర్టీసీ గుడ్ న్యూస్

**మన సాక్షి గొంతుక డెస్క్** ఏపీలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఆర్టీసీ ఉద్యోగుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ఆర్టీసి లో అన్ ఫిట్ అయిన (ఫిట్ నెస్ లేని) ఉద్యోగులకు గతంలో ఇచ్చినట్లుగా ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని లేదా అదనపు ఆర్థిక సాయం అందించాలని ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయంతీసుకుంది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ గా అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ఆపేసిన ప్రత్యా మ్నాయ ఉద్యోగం లేదా అదనపు ఆర్థిక సాయం పథకాన్ని కానీ తిరిగి అమలు చేయాలని నిర్ణయించింది.

## సింగరేణి కార్మికులకు గుర్తింపు సంఘం ఎన్నికలలో ఇచ్చిన హామీల

# అమలులో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం



గోదావరిఖని పట్టణం. మన సాక్షి.గొంతుక సింగరేణి.మైన్స్ టీబీజీకే అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డిగత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి 47 హామీలు ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీ 6 గ్యారంటీలు 39 హామీలు మేనిఫెస్టోలో పెట్టి కార్మిక వర్గానికి కచ్చితంగా హామీలను అమలు చేస్తామని మభ్యపెట్టి గెలిచిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేసిన పాపాన పోలేదని వకీల్ పల్లి గని పై ఆర్ జి టు ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అన్నారు గతంలో ఉన్న హక్కులు కూడా పోయే పరిస్థితులు కల్పించడం జరిగిందని గత తొమ్మిది నెలలుగా ఒక్క మెడికల్ బోర్డు కూడా నిర్వహించిన పాపాన పోలేదని పారదర్శకంగా 100% మెడికల్ ఇన్వాల్యుయేషన్తో ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని చెప్పి 24 నెలలు దాటిన 5 మెడికల్ బోర్డు లే నిర్వహించడం జరిగిందని అందులో కూడా 60 శాతం దాటిన పాపాన పోలేదని కార్మికులకు వ్యతిరేకంగా ఆరు సర్క్యులర్లు వచ్చిన వాటికి వ్యతిరేకంగా పోరాడింది లేదని, కార్మికుల ఆత్మగౌరవానికి సంబంధించిన సింగరేణి డే వేడుకలు నిర్వహణలో కూడా అలసత్వానికి కారణమైనరని, ఇటువంటి సంఘాలు కార్మికులకు అవసరమా అని ఆలోచించుకోవాల్సిన పరిస్థితులు సృష్టించినారని అన్నారు.. గత గుర్తింపు కార్మిక సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం 70 కి పైగా హక్కులను సింగరేణి కార్మిక వర్గానికి సాధించడం జరిగిందని కోల్ ఇండియాలో లేని విధంగా 18 రకాల అదనపు హక్కులను తీసుకురావడం జరిగిందని. కారుణ్య నియామకాల ద్వారా 14,000 మందికి ఉద్యోగాలు పొందారని, జాతీయ కార్మిక సంఘాల ద్వారా పెండింగ్ లో ఉన్న 3400 మందికి ఒకే దఫా ఉద్యోగాలు ఇప్పించడం ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4200 పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వడం మొత్తంగా 21600 ఉద్యోగాలు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘంగా సాధించిందని, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 1% విద్యుత్ చార్జీలు ఎత్తివేత, ఏసీలకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ మాఫీ, రెండు అదనపు పీహెచ్డీలు, ఇలా ఎన్నో రకాల హక్కులను సాధించిన చరిత్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంగం ది అని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రమే సింగరేణి కార్మిక వర్గం హక్కులను పరిరక్షించగలదని ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి గారు అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నుండి 50 మంది నాయకులు కార్యకర్తలు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరినారు చేరిన వారిలో అరవింద్, సాయిరాం, నాగరాజు, సాయి కృష్ణ ,రాజేందర్ శ్రీకాంత్, వినోద్, పి రవీందర్, శ్రీధర్, ఇమ్రాన్, పాషా, అజర్, రవీందర్, మధుకర్, కుమార్, ప్రదీప్, రామకృష్ణ, ఓంకార్, మల్లేష్, రమేష్ , మహర్షి రావెల్లి శ్రీనివాస్ మనోజ్ సురేష్ మురళి నరేందర్ అజయ్ రాకేష్ పల్లె నరేష్ మహేష్ సతీష్ లు చేరినారు ఇంకా ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, బేతి చంద్రయ్య, పిట్ కార్యదర్శి వెంకటేశం, రవితేజ, మామిడి తిరుపతి ,హరి ప్రసాద్, దాసరి శ్రీనివాస్, నరేష్ ,చౌడ శ్రీనివాస్, వెంకటస్వామి,, రాజారాం, సురేందర్, మల్లేష్ నాయక్, రాజమౌళి, ఆవుల రాములు, సిరిశెట్టి రాములు, రాజు ,శ్రీనివాస్, గంగాధర్, రామ్ చరణ్ ,బిక్షపతి, నాగేష్ ,రంజిత్ ,రమేష్ ,వినోద్, అజయ్, రాజ్ కుమార్ ,రాజ్ కిరణ్, కార్తీక్ ,రాజేష్, తిరుమల్, వెంకటేశ్వర్లు, కన్నా రెడ్డి లు మరియు కార్మికులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భారత గడ్డ పై ఎర్ర జెండా కు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట

# ఒకటో వసంతం లోకి అడుగు పెట్టిన సిపిఐ.




గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక రామగుండం కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ లలో ఘనంగా జరిగిన పార్టీ పతాకావిష్కరణలు.అధికారం తో సంబంధం లేకుండా వందేండ్లుగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ. సిపిఐ పార్టీ నూట ఒకటో వార్షికోత్సవం సందర్భంగా సీపీఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో మరియు ఖని చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ లు సిపిఐ పతకాలను ఆవిష్కరించడం జరిగింది. దానికి ముందు రామగుండం నగరంలోని వివిధ డివిజన్ లోని ఎల్బీనగర్ లో మార్కపురి సూర్య, జవహార్ నగర్ లో సిర్ర మైసయ్య ,జనగామ లో తొడుపునూరి రమేష్ కుమార్, లెనిన్ నగర్ లో తాళ్ళపెల్లి మల్లయ్య ,పవర్ హౌస్ కాలనీ లో మాటేటి శంకర్, రామ్ నగర్ లో చిందం భూమయ్య లు సిపిఐ పతకాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం స్థానిక భాస్కరరావు భవన్లో , చౌరస్తాలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడుతూ దేశంలో “ 1925 డిసెంబర్ 26 న సిపిఐ పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల,మహిళల కు విద్యార్థులకుఅనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉందని వారన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించందని వారు తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల, కర్షకుల పక్షాన పోరాటాలు చేస్తున్నటు వంటి పార్టీ సిపిఐ అని వారు అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చె జనవరి 18 న ఖమ్మం లో నిర్వహించే శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, మార్కపురి సూర్య, కన్నం లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, రంగు శ్రీను,రేణిగుంట్ల ప్రీతం, ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్ , పార్టీ ప్రజాసంఘాల నాయకులు సంకే అశోక్, శనిగరపు తిరుమల ఆసాల నవీన్, సాదుల శివ, చిందం భూమయ్య, గొడిశల నరేష్, సిరిసిల్ల మల్లేష్, రాణవేణి సుధీర్ కుమార్, ఎర్రల రాజయ్య, గంగారపు చంద్రయ్య, పడాల కనకరాజు, జగన్ , పుట్ట సాంబయ్య, రేణుక, భాగ్య మున్నీ, జెరిపోతుల దేవయ్య , పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు కన్నం లక్ష్మీనారాయణ ఎజ్జ రాజయ్య డప్పు రాజు లు పాడిన విప్లవ గేయాలు ఆలపించి, పార్టీ శ్రేణులను చైతన్యపరిచారు.

## ఎమ్మెల్లే క్యాంప్ కార్యాలయం లో గ్రామ సర్పంచులకు, ఉప సర్పంచులకు,

# వార్డ్ మెంబెర్ లకు సత్కరించిన- రామగుండం ఎమ్మెల్యే రాజ్



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక రామగుండం మేజర్ గ్రామపంచాయతీలకు రూ. 10 లక్షలు,చిన్న గ్రామ పంచాయతీలకు ఐదు లక్షల నిధులను సీఎం రేవంత్ రెడ్డి నిధుల నుంచి నేరుగాసర్పంచులకు- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్పెద్దపల్లి జిల్లా అంతర్గాం, పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా పాలన నేపథ్యంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు.అలాగే ప్రభుత్వం మేజర్ గ్రామపంచాయతీలకు రూపాయలు పది లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు ఐదు లక్షల రూపాయలు నిధులను సీఎం నిధుల నుండి నేరుగా సర్పంచులకు అందజేస్తున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఈ నేపథ్యం లో నే రైతులకు సాగు, తాగు నీరు అందించడంతో పాటు సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారంఅందిస్తున్నామన్నారు.అదేవిధంగా పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నారు. సన్న చిన్నకారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలీ ఠాగూర్, వివిధ గ్రామాల సర్పంచు లు, ఉప సర్పంచు లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభగల అధ్యక్షులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మానం

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి / శాయంపేట(డిసెంబర్26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ఇటీవల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ గజ్జి ఐలయ్య ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డ్ మెంబర్లకు పత్తిపాక ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మసీదులో సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు శాలువాతో ఘనంగా సన్మానించి సీట్లు తినిపించారు ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు అనంతరం ముస్లిం పెద్దలకు సర్పంచ్ ఉప సర్పంచ్ లు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గజ్జి రాజు, అంకేశ్వరపు సాయిలక్ష్మి-మొగిలి, కోడిమాల మహేందర్, గజ్జి రమేష్,చిట్టిరెడ్డి పద్మ-జంగారెడ్డి,జామ మస్జిద్ అంజుమ్ ఫరీద్ పతిపాక ముస్లిం కమిటీ ఇమామ్ కుర్షీద్ ఆలం,సదర్,ఎండి అఫ్జల్ నాయబ్ సదర్ ఎండి రహీం,సెక్రటరీ ఎండి అక్బర్,జాయింట్ సెక్రటరీ ఎండి అక్రమ్, నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పెండెల కిరణ్, పోతుగంటి సాంబరాజు,ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేట మండల కేంద్రంలో పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజారోగ్య పరిరక్షణకు విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ప్రతినిధి (మనసాక్షి ) డిసెంబర్ 26 పాపన్నపేట మండలం పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృశ్య సారించాలని లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడినాయని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు.ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధారిగూడేం మట్టిలో మాణిక్యం ఉదయరాజు




మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం అమీర్అలి ఫౌండేషన్ 72వ సీనియర్ అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్ కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 25 నుండి 28 వరకు నిర్వహించే ఈ టోర్నమెంట్ కు నల్గొండ జిల్లా టీంకు ప్రతినిత్యం వహిస్తున్న అనుముల మండలం మదారగూడెం గ్రామానికి చెందిన తుళ్ల పాపయ్య బిసైదమ్మ దంపతుల కుమారుడు తుళ్ళ ఉదయ్ రాజ్ యాదవ్ మట్టిలో మాణిక్యమై కబడ్డీ క్రీడలో అంచలంచలుగా ఎదుగుతూ కబడ్డీ క్రీడ అనే ప్రాణంగా క్రీడాకోటలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూనే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం మదారి గూడెం గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా కబడ్డీ క్రీడకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఆర్. భూలోకరావు జిల్లా సెక్రెటరీ జీ.కర్తయ్య కోచ్ పి.సత్యనారాయణ కే.సైదులు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27 డిసెంబర్2025



## శంకర్‌పల్లిలో మూడు ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రారంభించిన
# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల మున్సిపల్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యం కొరకు మూడు ఎక్స్ ప్రెస్ (పర్భని, రాయచూర్, విజయపుర) రైళ్ళను రైల్వే అధికారులు నిలపడం సంతోషకరమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి పర్భని ఎక్స్ ప్రెస్ ను నిలుపుదలను ఎంపీ ప్రారంభించారు. ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఇద్దరు కలిసి అదే రైలులో నగరానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శంకర్‌పల్లికి వచ్చిన సందర్భంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడు రైళ్ళను ఇక్కడ నిలిపేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. రైళ్ళను నిలపడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా రైల్వే శాఖ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ రైల్వే స్టేషన్ల ఆధునీకీకరణ అండర్ పాస్ రైల్వే వంతెనలు నిర్మాణాలు చేపట్టడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో మూడు ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలపడంతో ప్రయాణికులకు ఎంతో మేలు చేసినట్లు అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు చందిప్ప దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, సురేష్, రామ్మోహన్, విశ్వనాథ్, విఠోబా, వార్డు సభ్యుడు నందు, వెంకటేష్, పాండురంగం, శ్రీకాంత్ రెడ్డి, లోకేష్, పండిత్ రావు గౌడ్, రాజేష్ గౌడ్, చీఫ్ రిజర్వేషన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వినోద్ రెడ్డి, స్టేషన్ మేనేజర్ మోహన్ రావు పాల్గొన్నారు.

## చిన్న గొట్టుముక్కల గ్రామ కుమ్మరి వీరస్వామి 50 మంది కార్యకర్తలతో నవీన్
# గుప్తా ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



మాజీ మంత్రి హరీష్ రావు పై ఆవుల రాజిరెడ్డి ఫైర్. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు కనబడవు నాడు ప్రజాధనం లూటి నేడు ప్రజా సమస్యలపై మాట్లాడటం సిగ్గుచేటు మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 26 ప్రస్తుతం రైతులు పంటలు వేయలేదని వారికి కరెంటు సరఫరా చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఆరా తీయడం సిగ్గుచేటని నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి విమర్శించారు. ఇంకా రైతులు ఈ మాసంలో పంటలు సాగు చేయలేదని విద్యుత్ సబ్స్టేషన్లను తనిఖీ చేయడం హరీష్ రావుకు తగదని ఆయన విమర్శించారు. పంటలు రైతులు సాగు చేయనప్పుడు విద్యుత్ ఎక్కడ సరఫరా అవుతుంది అని మాజీ మంత్రి హరీష్ రావును సూటిగా ప్రశ్నించారు ఆయన అక్రమ ఆస్తులు అక్రమ సంపాదన సంపాదించడం తప్ప ప్రజల సమస్యలు ఆయన కట్టవని హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు మండలంలోని చిన్న గొట్టిముక్కల గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కుమ్మరి వీరస్వామి 60 మంది కార్యకర్తల నాయకులతో మండల సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను నవీన్ కుమార్ గుప్తాల ఆధ్వర్యంలో నరసాపూర్ తాలూకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకారిషితులై పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీలో చేరిన కుమ్మరి వీరస్వామి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు నాయకులకు తగిన గుర్తింపు లేదని ఆయన ఆవిరి అనే వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు మండలంలోని గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ పి మమత నర్సింలు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వెంకటరామిరెడ్డి నవీన్ కుమార్ గుప్తా శ్రీనివాసరెడ్డి. తిరుపతి రాథోడ్, రాశి పల్లి రమేష్ తాటి కిష్టయ్య. ప్రళత్ చారి. నీరుడి ఆంజనేయులు కొత్తవల యాదగిరి యాదవ్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలే పునాదిగా వందేళ్ళ ప్రయాణం



సిపిఐ శత వార్షికోత్సవ సభ లో ధనుంజయ నాయుడు మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 26 హైదరాబాద్ అధికారంతో సంబంధం లేకుండా ఓట్లతో సీట్లతో సంబంధం లేకుండా ప్రజా పోరాటాలే పునాదిగా చేసుకొని గత వంద సంవత్సరాలుగా భారత దేశంలో సిపిఐ పార్టీ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ శతవార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.సిపిఐ పార్టీ ఒక స్వచ్ఛంద రాజకీయ సేవా సంస్థ అని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజలకు సేవ చేయాలే లక్ష్యంతో ఉన్నవాళ్లు మాత్రమే ఈ పార్టీలో సభ్యులుగా ఉంటారని స్వార్థపరులు, కాంట్రాక్టర్లు లాంటి వారికి పార్టీలో స్థానం ఉండదని ఆయన స్పష్టం చేశారు.దేశంలో ఉన్న వివిధ వర్గాలైన విద్యార్థి యువజన మహిళా రైతు కార్మిక శ్రామిక రంగాలకు అండగా ఉండేందుకు దేశవ్యాప్తంగా అనేక ప్రజా సంఘాలు నిర్మించి, దేశంలోనే ఆదర్శంగా నిలిచిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని, జనాభాలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో ముప్పై మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటు సాక్షిగా ఆనాటి సిపిఐ ఎంపీ గీతా ముఖర్జీ నాయకత్వంలో అనేక ఉద్యమాలు నిర్వహించి సాధించిన చరిత్ర సిపిఐ పార్టీది అని ఈనాడు దేశ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు వారి హక్కుల కొరకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కావాలని పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అని సగర్వంగా ప్రకటించారు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ముందుగా ప్రకటించిన పార్టీ సిపిఐ అని భూమి కోసం భుక్తి కోసం శ్రమ దోపిడీ విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గ శ్రేయస్సు కై పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొక్కిపెట్టిందని అయినా మళ్ళీ పోరాటలు కొనసాగిస్తామని కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి సమాధి కడతామని ఆయన అన్నారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ దోమకొండ మనోజ్ ఉల్లెందుల దుర్గయ్య కల్లూరు సుబ్రహ్మణ్య చారి వెంకటాచారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రుస్తుంపేట యువనేత గ్రామ సేవలో మరో ముందడుగు కృష్ణ ముదిరాజ్



కార్యకర్త నుండి వార్డ్ మెంబర్ గా ఎదిగిన యువ కెరటం చిన్న వయసులోనే ఊరి బాధ్యత గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా గ్రామ యువ నాయకునిగా ప్రజా సేవలో చురుకుగా పాల్గొనేవారు భవిష్యత్ తరానికి బంగారు బాటలు వేస్తా ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ప్రజ సంక్షేమం గ్రామ అభివృద్ధి నా నేత్రాలాంటివి కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా నాయకునిగా కాదు సేవకునిగా ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కండి మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 26 రుస్తుంపేట యువ నేతగా గ్రామ సేవలో మరో ముందడుగు. నర్సాపూర్ మండల పరిధిలో రుస్తుంపేట గ్రామ యువ నాయకుడు కృష్ణ ముదిరాజ్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాసేవ పంతంగా గ్రామ సేవలో నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలందిస్తూ తన విద్యాభ్యాసం కొనసాగిస్తూనే గ్రామంలో యువజన నాయకునిగా అన్ని కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ చురుకుగా పాల్గొనేవారు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని దృఢ సంకల్పంతో రాజకీయాలకు ఆకర్షితులయ్యారు గ్రామంలో ప్రజా సమస్యలపై గళం విప్పి సమస్యలు పరిష్కారం అయ్యేలా స్థానికరాజకీయ నాయకులతో కులం కుశంగా చర్చించి పరిష్కరించే వరకు జవాబుదారీగా ఉండేవారు గ్రామ ప్రజలతోనే ఉంటా గ్రామ అభివృద్ధికి మాటలు వేస్తా భవిష్యత్ తరాలకు ఆదర్శవంతమైన ప్రజానేతగా గుర్తింపు తెస్తా కార్యకర్త నుండి వార్డ్ మెంబర్ గా ఎదిగిన యువ కెరటం కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకొని అనతి కాలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కార్యకర్త నుండి వాడు మెంబర్ గా ఆశీర్వదించిన గ్రామ ప్రజలు యువకులు గ్రామాల్లో యువతను ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు గల్లి నాయకుడుగా ప్రారంభమై ఢిల్లీ అగ్ర నాయకుల వరకు అంచలంచలుగా ఎదగడమే అంతిమ ధ్యేయంగా ప్రజా సేవ చేస్తూ ప్రజల మనసులను చివరగా ఉన్న యువ నాయకుడు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి రాజ్యాంగం మనకు అనేక హక్కులను కల్పించింది వాటిలో నేర్చుకుంటూనే తమదైన బాటలో అన్నివేళలా ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ మౌలికమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కావచ్చు గ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందేలా బాధ్యతయుతంగా కృషి చేస్తామన్నారు గ్రామ ప్రజలు పెద్ద మనసుతో ఎల్లవేళలా నన్ను ఆశీర్వదించినట్టయితే గ్రామ అభివృద్ధిలో భాగస్వామి నవ్వుతా గ్రామ అభివృద్ధి కోసం పార్టీలు పదవులు ముఖ్యం కాదు ప్రజాసేవయే నాంతిమ లక్ష్యంగా ప్రజా సమస్యలపై ఎల్లవేళలా విస్తృతమైన పోరాటం జరుగుతుందన్నారు గ్రామ స్వరాజ్యం నా అంతిమ లక్ష్యం చిన్న వయసులోనే ఊరి బాధ్యత గ్రామంలో సామాజిక స్పృహ కలిగిన యువ నాయకుడు సమకాలీన అంశాలపై సుదీర్ఘంగా చర్చించగల లోతైన అవగాహనతో సమస్యలను సత్వరమే పరిష్కారం చేయగలిగిన యువనేత గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో చిన్న వయసులోనే రాజకీయాల వైపు మొగ్గు చూపారు రుస్తుంపేట గ్రామం గురించి భౌగోళికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడడానికి చారిత్రక అంశాలు అన్నిటిపై కులం కుశంగా వివిధ సామాజిక అంశాలపై అవగాహన కలిగిన యువ నాయకుడు గ్రామంలో రాజకీయంగా అడుగులు వేసి అభివృద్ధి దిశగా ఉన్నప్పటికీ చిన్న వయసులోనే ఊరు బాధ్యతను సమస్యలను పరిష్కరించగల నైపుణ్యం కలిగిన యువ నాయకుడు కుటుంబ నేపథ్యంలో భాగంగా మధ్య తరగతి కుటుంబంలో ఉన్నత చదువులు చదువుకొని ప్రజా అభివృద్ధి కోసం రాజకీయ వేదికపై అహర్నిశలు శ్రమించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతూ గ్రామాన్ని అభివృద్ధి బాటలు నడిపించడానికి వయసుతో పనిలేదని నిరూపించిన మరో యువ నాయకుడు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా ప్రజాసేవ అందిస్తానన్నారు గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా. మెదక్ జిల్లాలోని రుస్తుంపేట గ్రామం భవిష్యత్తులో ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటుందన్నారు గ్రామంలో మౌలిక వసతులకు ప్రాధాన్యమిచ్చి సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు గ్రామంలో ప్రధానంగా రోడ్లు పాఠశాలలు వీధి దీపాలు పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా పల్లె దావఖానాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు గ్రామాల్లో ఉపాధిపై ఉసెత్తని ప్రభుత్వాలు కూత వేటలో ఉన్న రాజధానికి దగ్గర ఉన్న నర్సాపూర్ ప్రాంతం పారిశ్రామికరణకు నోచుకోలేదన్నారు రాజకీయ ఉద్దండులు ఉన్న వృద్ధి రాని నర్సాపూర్ పట్టణం గ్రామంలో యువకులకు సైబర్ నేరాలకు గురికాకుండా అదేవిధంగా మద్యపాన నిషేధంగా సామాజిక మాధ్యమాలపై వివిధ అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పిస్తామన్నారు ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి నానేత్రాలలాంటివి. గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తామన్నారు వృద్ధాప్య పింఛన్లు వితంతు పింఛన్లు ప్రతి ఇంటిలో రేషన్ కార్డు అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు ఇల్లు లేని వారికి ఇల్లు వచ్చేలా యువతకు నైపుణ్యతను అందించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడతామన్నారు గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామన్నారు గ్రామ యువ నాయకునిగా ప్రజాసేవలో చురుకుగా పాల్గొనుట గ్రామంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక గ్రామ సమస్యలపై నిరంతరం తన గళని వినిపించేవారు గ్రామాభివృద్ధి కృషి కోసం నిరుద్యోగ నిర్మూలనకు అధికారుల సహకారంతో ప్రముఖ సంస్థలఅండతో నిరుద్యోగంపై ఉక్కు పాదం మోపుతామన్నారు. భవిష్యత్ తరానికి బంగారు బాటలు వేస్తా గ్రామంలో ప్రజా నాయకుడిగా సేవలందిస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలన్న ముఖ్య ఉద్దేశంతో గ్రామంలో యువత ప్రధానంగా సాంకేతిక విద్య వైపు మొగ్గు చూపాలన్నారు ప్రస్తుతం ఏఐ తరంలో అద్భుతాలు చేయగలిగే అవకాశాలు ఉండి సాంకేతిక విద్య అందరూ అందిపుచ్చుకునేలా అవగాహన కల్పిస్తామన్నారు యువత అన్ని రంగాల్లో వారికున్న నైపుణ్య శక్తితో చాటుకోవాలన్నారు యువత విద్యతో పాటు క్రీడలకు పాటలకు సాంస్కృతి కార్యక్రమంలో భాగమవ్వాలని యువత తప్పకుండా భవిష్యత్తు కోసం దిశా నిర్దేశం చేస్తూనే ప్రజాసేవలో మన వంతు సహకారం అందించాలన్నారు ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు గ్రామ ప్రజలకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన యువ నాయకుడు గ్రామ ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయన్నారు రుస్తుంపేట గ్రామం అభివృద్ధి పథంలో పరుగులు తీయాలంటే ప్రస్తుతం యువ నాయకులను ఆశీర్వదించినట్టుగా భవిష్యత్తులో కూడా ఆశీర్వదించినట్టయితే ప్రజల అండ దండలతో ప్రజా నేతగా అందరం కలిసికట్టుగా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం సదా మీ సేవలో

# నేడు కలెక్టరేట్ జర్నలిస్టుల ధర్నా జయప్రదం చేయండి



-అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలిఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:జర్నలిస్టుల అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలని కోరుతూ టి యు డబ్ల్యు జే - హెచ్,143 పిలుపుమేరకు ఈనెల 27న చేపట్టనున్న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టి యు డబ్ల్యు జే - హెచ్,143 అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 9:30 గంటల వరకు జర్నలిస్టులందరూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం నూతనంగా జారీ చే సిన జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో 252ను నిరసిస్తూ ధర్నా చేపడం జరుగుతుందన్నారు.అర్హులైనజర్నలిస్టులందరికీ అక్రిడి టేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టుల జ%శీ%గ్ సైరన్ పేరిట చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని జర్నలిస్టులను కోరారు.రాష్ట్ర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, తెలిపారు.

# శంకర్‌పల్లిలో కారు - బైకు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):కారు-బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే ద్విచక్ర వాహనాన్ని ఇంద్రకరణ్ కు చెందిన వ్యక్తి కారు డ్రైవర్ సతీష్ ఢీకొట్టగా.. బైక్ పై ఉన్న విష్ణు, నవీన్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

BNE: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భవిష్యత్తు పట్ల ఆందోళనలో బట్టి




మడిపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి. మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర స్థానిక బోడెపూడి భవన్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు సిపిఎం పార్టీకి చాలా సానుకూలంగా ఉన్నాయని ఇదే సమయంలో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు పొందలేకపోయింది.కాంగ్రెస్ ఆదరణ తగ్గుతూ అదే సమయంలో సిపిఎం ఆదరణ మధిర నియోజకవర్గంలో క్రమంగా పెరుగుతోందని ఆ విషయాన్ని ముందుగా గమనించిన స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపిఎం పార్టీని ఎదుగుదలను నిరోధించాలని పోలీస్ శాఖను ఉపయోగించుకొని తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యకర్తలపై సాధారణ ఘర్షణ సాకుగా చూపి 8 మంది వ్యక్తులపై హత్యాయత్నం తీవ్రమైన నేరాన్ని మోపి పండగ రోజు అర్ధరాత్రి రిమాండ్ చేయడం వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వారిని ఇబ్బందులు గురిచేసి కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచడం సాధ్యమవుతుందని అపోహలో ఉన్నారని అన్నారు.ఘటనతో సంబంధంలేని 70 సంవత్సరాల వృద్ధుడిని ఇద్దరు రైతులని ప్రభుత్వ ఉద్యోగులని నిరుద్యోగులని తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నేపంతో ఓ విలేకరిని ఈ అక్రమ కేసులో ఇరికించి నిర్దాక్షిణ్యంగా రిమాండ్ చేయడం గ్రామంలో ప్రతి ఒక్కరు గమనిస్తున్నారు.బోనకల్ మండలం ఆలపాడు గ్రామంలో అధికార పార్టీ నాయకుల దాడిలో తలకు నాలుగు కుట్లు ఇద్దరు వ్యక్తులకు పండ్లు ఇరిగినాయి గాయాలు అయినాయి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారు చేసిన ఫిర్యాదును కనీసం పోలీస్ ఎఫ్ఐఆర్ చేయలేదు, అదే గ్రామంలో మరుసటి రోజు ముగ్గురు వ్యక్తులు మధ్య జరిగిన ఘర్షణలో 9 మంది పై నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈ ఘర్షణలో ఎవరైనా తీవ్రమైన గాయాలు ఏర్పడ్డాయా హత్యాయత్నం కేసులు ఎలా నమోదు చేస్తారు పోలీసులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఉపయోగించుకోవడం ఏమిటని ప్రశ్నించారు.మధిర నియోజకవర్గంలో పలు గ్రామాలలో బట్టి విక్రమార్క ప్రోత్బలంతోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యర్థి పార్టీలపై దాడులకు తెగబడుతున్నారు సిపిఎం పార్టీ నాయకులను హత్య చేసిన కేసును అంగుళం కూడా ముందుకు నడపని బట్టి విక్రమార్క సాధారణ ఘర్షణలపై సిపిఎం పార్టీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు బనాయించడం ద్వారా సిపిఎం ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకోవడం అవగాహన లోపమే అవుతుంది.కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన సిపిఎం పార్టీ నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలలో కాంగ్రెస్ కి ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బలమైన గుణపాఠాన్ని నేర్పిన అదే మూర?పు పోకడతో పోవడం ఏమిటని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ వ్యవస్థ లొంగుబాటుకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని ప్రజలపై పెంచుతున్న నిర్బంధాన్ని తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని ఈ పోరాటానికి నియోజకవర్గంలోని ప్రజాస్వామ్యక వాదులందరూ మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మంద సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకండి మురళి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేందర్ రావ్ తేలపోలు రాధాకృష్ణ పెంటి వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గుడిద మాణిక్యమ్మ గౌడ్ కు ఘన నివాళి



పుణ్య దంపతుల ఆశయాలు కొనసాగిస్తాం: బీపీ నాయక్మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్లో మాజీ సొసైటీ చైర్మన్ గుడిద మాణిక్యమ్మ గౌడ్ మూడవ వర్ధంతి కార్యక్రమం శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్లో ఘనంగా జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు బీపీ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని పుణ్య దంపతులు గుడిద నరసింహ గౌడ్,మాణిక్యమ్మ గౌడ్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గుడిద నరసింహ గౌడ్,మాణిక్యమ్మ గౌడ్ కృషి మరువలేనిదని, ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణం,బొడ్రాయి ప్రతిష్ఠ వంటి కార్యక్రమాల్లో వారి పాత్ర ఆదర్శనీయమని కొనియాడారు.ప్రజలు బాగుండాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని అన్న వారి ఆశయం చిరస్మరణీయం అని అన్నారు.వారి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ నుంచి ఐఎస్సిసి ప్రతినిధి పవన్ గుప్తా తమ బృందంతో,ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, గుగులోత్ వేణు గోపాల్, బానోత్ శ్రీను,నర్సింహ భూపతి తదితరులు పాల్గొన్నారు. మాణిక్యమ్మ గౌడ్ సేవలు గ్రామ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయి.వారి ఆత్మకు శాంతి చేకూరాలి అని అన్నారు.



# గుడిద మాణిక్యమ్మకు నివాళు

## లర్పించిన ఉప సర్పంచ్ బానోతు కొండ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ దుర్గా పిక్చర్ ప్యాలెస్ అధినేత స్వర్గీయ గుడిద నరసింహ గౌడ్ సతీమణి గుడిద మాణిక్యమ్మ మూడవ వర్ధంతిని మండల కేంద్రంలోని దుర్గా పిక్చర్ ప్యాలెస్ ప్రాంగణంలో నిర్వహించారు. మాణిక్యమ్మ వర్ధంతికి బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై ఆమెకు పూలతో ఘనంగా నివాళులర్పించారు. మాణిక్యమ్మకు పూలతో నివాళులర్పించిన వారిలో మాణిక్యమ్మ కుమారుడు మురళి గౌడ్,సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాస్,పదకొండవ వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, బ్రాహ్మణపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడిద శ్రీ రామ్, బోనకల్ బిఆర్ఎస్ నాయకులు భూక్య సైదా ఉన్నారు.



# ఘనంగా పరిశుద్ధ బంజారాచర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండా పరిశుద్ధ బంజారా చర్చి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ మునినాయక్ వేడుకలకు హాజరై, వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు,సంఘంస్తులకు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. అదేవిధంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ బహి బహి అనిఅన్నారు. ముందుగా ఒక మనిషి ఎదురు వ్యక్తినీ ప్రేమించినప్పుడే నిజమైన దేవుడు అని, దేవుడు ఎక్కడో ఉండడు మానవ రూపంలోనే ఉంటాడని సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగాస్థానిక పాస్టర్ సపావత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మేరావత్ పూల బిచ్యాలు నాయక్, ఉప సర్పంచ్ మేరావత్ మోతిలాల్, కాంగ్రెస్ మండల నాయకులు మేరావత్ ముని నాయక్, నాగేందర్ నాయక్ లను శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాస్టర్ శ్రీను నాయక్, శంకర్ నాయక్, హనుమా నాయక్, స్వామి, రాంజీ, దర్గా, బాలచందర్, గిద్యోన్, సైదా,మల్లికార్జున్,బుజ్జమ్మ, కమల, పాప, కళావతి,శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# 19వ సారీ రక్తదానం చేసిన కొండేటి మాధవ్



కొండేటి మాధవ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పెద్ద మైసమ్మ భర్త పెప్పకిష్టయ్య అనారోగ్యం కారణంతో పట్నం మహేందర్ హాస్పటల్లో అడ్మిట్ కావడం జరిగింది ఆమెకు అత్యవసరంగా బ్లడ్ కావాలని డాక్టర్లు అనడంతో కుటుంబ సభ్యులు సంప్రదించగా నేను ఇస్తాను అంటూ ముందుకు కోనేటి మాధవ్ నరసింహ కుమారుడు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది . మాధవ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని తెలియజేస్తూ నేను ఇప్పటికీ 19వ సారి రక్తదానం చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది



# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పవర్ హౌస్ కాలనీ (నూతన 4వ డివిజన్) లో ప్రజల సౌకర్యార్థం భారీ అభివృద్ధి

,గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక .కార్పొరేషన్ ఏరియా పనులకు శ్రీకారం చుట్టారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు,డివిజన్ అధ్యక్షులు ఎం.డి. నాజీముద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సుమారు 70 లక్షల రూపాయల ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నగరాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ఎంతో కాలంగా పవర్ హౌస్ కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఈ కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రణాళికాబద్ధంగా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముస్తఫా, మందపెల్లి సతీష్, వసంత, మౌనిక, కల్యాణ్, ఆరిఫ్ బాబా, వినోద్, విశాల్ సింగ్, డివిజన్ పెద్ద మనుషులు చిప్ప రాజయ్య, ధనుంజయ్, భద్రయ్య, నెగురు నర్సయ్య, కిషన్ రావు, చంద్రయ్య మరియు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొనారు.

# నేడు బి. టి రణదివే ఖమ్మం జిల్లా నూతన కార్యాలయము ప్రారంభోత్సవ సభ

తిరుమలయపాలెం డిసెంబర్ 26//మన సాక్షి గొంతుక న్యూస్//నూతనంగా ప్రారంభిస్తున్న సిఐటియు కార్యాలయము ప్రారంభోత్సవానికి తిరుమలాయపాలెం మండలం నుండి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ మరియు మండల కన్వీనర్ వశపొంగ వీరన్న కార్మికులకు పిలుపునిచ్చరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ రంగాలను కలుస్తూ కార్మిక హక్కుల సాధనకై ఒక వేదికగా ఖమ్మం జిల్లా నందు సిఐటియు సొంత భవనం నిర్మాణం జరిగింది అని పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం తోటి కార్మికులను ఐక్యపరుస్తూ కార్మిక సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ వారికి అండగా నిలబడుతుంది అని సిఐటియు ఢిల్లీ నుంచి గల్లి వరకు అనేక పోరాటాలు నిర్వహించి 1970 సంవత్సరము నుండి కార్మిక హక్కులను కాపాడుటలో సిఐటియు ఎప్పుడు ముందుంటుందని ఇలాంటి పోరాట స్ఫూర్తి కలిగిన సిఐటియుకి ఖమ్మం జిల్లాలో సొంత భవనం నిర్మించుకోవటం కార్మికులోకం హర్షించదగ్గ విషయమని కార్మికులకు ఏ సమస్య వచ్చిన నేరుగా సిఐటియు ఆఫీసుకు వచ్చి తన సమస్యలను తెలుపుకునే అవకాశం ఉంటుందని ఇది భవిష్యత్ తరాలకి కార్మిక హక్కులకి నిలయంగా మారుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి అఖిలభారత సిఐటియు ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభం సిఐటియు రాష్ట్ర సీనియర్ నాయకులు పి రాజారావు అఖిలభారత సిఐటియు కోశాధికారి ఎం సాయి బాబు తెలంగాణ రాష్ట్ర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు చుక్కా రాములు పాలడుగు భాస్కర్ పాల్గొంటున్నారని కావున కార్మికులందరూ ఉదయం 10 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ వద్దకు వస్తే ర్యాలీగా గట్టయ్య సెంటర్లో ఉన్న మన నూతన సిఐటియు భవనమును ప్రారంభించడానికి అందరూ సకాలంలో వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి స్కీమ్ వర్కర్లు అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ మరియు భవన నిర్మాణ కార్మికులు హమాలీ రంగ కార్మికులు ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు





# తానేదార్ పల్లి(జువ్వి గూడెం) సర్పంచ్ ని పూలబోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం,తానేదార్ పల్లి (జువ్వి గూడెం) నూతన సర్పంచ్ కంచర్ల యాదమ్మ కుమారుడు ఈశ్వర్ ని పూలబోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు బుసిరెడ్డి పాండన్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27 డిసెంబర్2025



## సీనియర్ కాంగ్రెస్ నేత బాదావత్ వీర్య నాయక్ పార్థివ దేహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్



తిరుమలాయపాలెం డిసెంబర్ 26//మన సాక్షి గొంతుక న్యూస్// మండల కేంద్రంలోని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బాదావత్ వీర్యానాయక్ 87 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత టిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ కొండ బాల వెంకన్న మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ టిడిపి మండల నాయకులు ఆలేటి రంగయ్య మల్లీడు నాగేశ్వరరావు కొలుసు ఉపేందర్ వార నాగరాజు బాదావత్ వెంకన్న రామావత్ శ్రీను బాదావత్ వీర్య పార్టీ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు




## ప్రేయర్ మౌంట్ బస్తిస్ట్ చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

–ముఖ్య అతిథి ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజుమన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రేయర్ మౌంట్ బాప్టిస్ట్ చర్చ్ డిసిఐ మంగళపల్లి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టమస్ పండుగ లో దైవజనులు పాస్టర్ సామ్యూల్ పిన్ని దేవుని ప్రేమ గురించి ఆయన మానవాళికై ఈ లోకంలోకి మనుజుడిగా వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని దైవ వర్తమానమును తెలియజేశారు. అలాగే లోకంలోని సకల జీవులు మనవాలి అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభువుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపిరాజు , ఎస్ఐ నాగరాజు, ఎస్సై సాయి తేజ, పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి శ్రీ భూపతిగల్ల మహిపాల్ ఏదుల పాండురంగారెడ్డి , పండాల శంకర్ శ్రీనివాస్ చారి పాల్గొని విశ్వాసులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు ప్రభాకర్ రవి కోర్సు విజయ, శేఖర్, బాబు, రవి, సంఘ సభ్యులు పాల్గొని దేవుని ఆరాధించారు.



## జోగులపాడు గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన సర్పంచ్ ధరవత్ వెంకన్న

తిరుమలాయపాలెం డిసెంబర్ 26 //మన సాక్షి గొంతుక న్యూస్// జోగులపాడు నూతన గ్రామ సర్పంచి శ్రీ ధరావత్ వెంకన్న గార్లు గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందును కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది...సరియైన సమయంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందును త్రాగించడం వలన బాహ్య పరాన్న జీవులు మరియు అంతర్గత పరాన్న జీవుల నుండి రక్షించబడతాయి అని శ్రీ ధరావత్ వెంకన్న గారు సర్పంచి గారు తెలియజేశారు...జల్లేపల్లి పశు సంవర్ధశాఖ జూనియర్ పశువద్యాధికారి సట్ల అశోక్ గారు నట్టల నివారణ మందు త్రాగించనిచో గొర్రెలు మేకలు బరువు తగ్గటం పాల ఉత్పత్తి తగ్గటం పెరుగుదల లేకపోవడం వంటివి జరుగుతుంది దీనివల్ల గొర్రెల కాపర్లు తమ ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది అని తెలియజేశారు....ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీ నల్లబెల్లి లింగన్న గారు ప్రశాంత్ గ్రామ పెద్దలు పాల్గొనారు

## కొలిక్కిరాని వెల్దుర్తి సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవి

కోరంను మర్చిపోతున్న నేతలు
ఫలించని తెర వెనుక ఇరుపార్టీల నేతల మంతనాలు ఉత్కంఠకు తెరలేపుతున్న ఇరుపార్టీల నాయకులు
అయోమయంలో ఇండిపెండెంట్ నూతన సర్పంచులు వెల్దుర్తి సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవిపై నేతలు గరం గరం పోటాపోటీగా పార్టీల మధ్య పోరం అధ్యక్ష పోరు.
సమన్వయం కోల్పోతున్న పార్టీల నాయకులు ఉద్యమ పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని మర్చిపోతున్న బిఆర్ఎస్ నేతలు
సర్పంచుల ఫోరం అధ్యక్ష పోరులో పొద్దున హస్తం హవా సాయంత్రం జోరు పెంచిన గులాబీ నేతలు




మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 26 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచులు కొలిక్కిరాని వెల్దుర్తి సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవి ఎట్టకేలకు ఇరు పార్టీల అధ్యక్ష పదవి కోసం పెద్ద దుమారం అయినట్లు తెలుస్తుంది వివిధ పార్టీ నేతల ఫలించని తెర వెనుక మంతనాలు అధ్యక్ష పదవి కోసం హెూరాహెూరిన ఉత్కంఠకు తెర లేపుతున్న ఇరు పార్టీల రాజకీయ నాయకుల వైర్యం రాజకుంటోంది అయోమయంలో ఇండిపెండెంట్ నూతన సర్పంచులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు వెల్దుర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవి పై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు బుధవారం నాడు స్థానిక ఫంక్షన్ హాల్ లో హస్తాలాపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా నియమించాక ఎలకపల్లి సర్పంచ్ పావని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కు మద్దతు తెలిపారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ నేతలు మరో కూటమిని ఏర్పరిచి ఇతర గ్రామాల సర్పంచుల మద్దతుతో బిఆర్ఎస్ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు ఇరు పార్టీల నేతల సమన్వయ లోపమే ముఖ్య కారణం సర్పంచుల అధ్యక్ష పోరులో ఇరువర్గాల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణిలో నడుస్తుంది మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల నాయకుల అభిప్రాయాలను సేకరించాల్సిన అవసరం తప్పకుండా ఉంటుంది ఏ పార్టీ వారు ఆ పార్టీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని నేతలు ఇస్తున్న సంజాయిషీ కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు గ్రామాల్లో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి చెందుతాయి అన్నారు